# తపస్వి - క్రీడా/సినిమా

తెలుగు దినపత్రిక

( టీ మీడియా అనుబంధం )

ఆదివారం 23 ఆగస్టు 2026 | 4 పేజీతితతేక సంచిక


## సుహాస్‌కు మరో స్వర్ణం



తెలంగాణ యువ స్విమ్మర్ సుహాస్ ప్రీతమ్ జూనియర్ నేషనల్ అక్వాటిక్ చాంపియన్షిప్‌లో రెండో స్వర్ణం సొంతం చేసుకున్నాడు. భువనేశ్వర్‌లో శుక్రవారం జరిగిన పురుషుల 50 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ ఫైనల్ రేసును 26.95 సెకన్లలోనే పూర్తి చేసిన సుహాస్ అగ్రస్థానంలో నిలిచాడు.

## సీజన్‌లో నీరజ్ అత్యుత్తమ ప్రదర్శన..




కామన్వెల్త్ క్రీడల్లో రజతంతో మెరిసిన నీరజ్ చోప్రా ఆసియా క్రీడల ముందు మెరుగైన ప్రదర్శన చేశాడు. ఈ సీజన్‌లోనే అత్యుత్తమంగా 88.05 మీటర్ల దూరం ఈటెను విసిరిన భారత బడిసె వీరుడు లసానే డైమండ్ లీగ్‌లో విజేతగా నిలుస్తాడనిపించింది. కానీ, ఊహించినట్లుగానే శ్రీలంక స్టార్ రుమేష్ తర్వంగా పథిరంగే నీరజ్‌ను దాటేసి టైటిల్‌ను ఎగరేసుకుపోయాడు. రెండో స్థానంలో నిలిచిన నీరజ్.. ఆసియా క్రీడలపై దృష్టి సారించనున్నాడు.

## స్టార్క్ ధాటికి బంగ్లా విలవిల..




ఆస్ట్రేలియా గడ్డపై చారిత్రక విజయం సాధించిన బంగ్లాదేశ్ రెండో టెస్టులో తేలిపోయింది. తొలి సెషన్ మొదలైందో లేదో మిచెల్ స్టార్క్ (6-12) నిప్పులు చెరగడంతో 12 పరుగులకే సగం వికెట్లు కోల్పోయిన బంగ్లా ఏ దశలోనూ కోలుకోలేదు. మరో ఎండ్‌లో కమిన్స్ (3-25) సైతం చెలరేగగా లంచ్ తర్వాత పర్యాటక జట్టు ఇన్నింగ్స్ ముగిసింది. సంచలన బౌలింగ్‌తో స్టార్క్ బెంబేలెత్తించగా 64 పరుగులకే బంగ్లా కుప్పకూలింది.

## మూడేళ్లకు చిక్కాడు.. డ్రగ్స్ కేసులో మాజీ రెజ్లర్ అరెస్ట్



డ్రగ్స్ కేసులో మాజీ రెజ్లర్ అమిత్ అరెస్టయ్యాడు. గత మూడేళ్లుగా పోలీసుల కళ్లుగప్పి పరారీలో ఉన్న అతడు ఎట్టకేలకు చిక్కాడు. శుక్రవారం అతడిని ఢిల్లీలో పోలీసుల అదుపులోకి తీసుకున్నారు. అమిత్ అరెస్టుతో జార్ఖండ్ నుంచి ఢిల్లీకి వ్యాపించిన ఓపియమ్ నెట్‌వర్క్ బయటపడుతుందనే దర్యాప్తు బృందం భావిస్తోంది.

## రవితేజ 'ఇరుముడి' దూకుడు.. కెరీర్‌లోనే సెన్సేషనల్ ఓపెనింగ్, చిరంజీవి రికార్డుకూ చెక్!




మాస్ మహారాజా రవితేజకు కొంతకాలంగా సరైన విజయం దక్కడం లేదు. అయితే 'ఇరుముడి'తో తొలి రోజే పాజిటివ్ టాక్ రావడంతో బాక్సాఫీస్ వద్ద అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. అయ్యప్ప స్వామి భక్తుల నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా ఆగస్టు 21న థియేటర్లలో విడుదలైంది. తండ్రి-కూతుళ్ల అనుబంధం, ఎమోషన్స్ యాక్షన్ థ్రిల్లర్ అంశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

## 'విశ్వంభర' లేట్‌గా వచ్చినా బాక్సాఫీస్ బద్దలైపోవడం ఖాయం.




మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారీ చిత్రం 'విశ్వంభర'. సోసియో ఫాంటసీ జానర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. విడుదల ఆలస్యమవుతున్నప్పటికీ విజువల్స్ క్వాలిటీ విషయంలో ఏ మాత్రం రాజీ పడటం లేదని దర్శకుడు వశిష్ఠ స్పష్టం చేశారు. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించాలనే ఉద్దేశంతో ప్రతి అంశాన్ని అత్యంత జాగ్రత్తగా రూపొందిస్తున్నామని తెలిపారు.